# ప్రైవేట్ కి దీటుగా "మైనారిటీ గురుకుల" విద్యార్థుల ప్రభంజనం

**2024 ఫలితాల్లో ఐఐటి, ఎన్ఐటి మొత్తానికి 8 సీట్లు, ఎంబిబిఎస్ లో 13, బి డి ఎస్ లో 3, ఫారెస్ట్ లో 1, అగ్రికల్చర్ లో 2, డి- ఫార్మసీ లో 1, నర్సింగ్ లో 1 చొప్పున ఫలితాల్లో సీట్లు సాధించారు**







హైదరాబాద్, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి):2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ తెలంగాణ మైనారిటీ గురుకుల బార్కాస్ బాలుర-1 జూనియర్ కళాశాల (సీఈవో )కి చెందిన విద్యార్థులు ఇటీవల వెలువడిన ఐఐటి, ఎన్ఐటి లో మొత్తానికి 8, ఎంబిబిఎస్ లో 13, బి డి ఎస్ లో 3 ,ఫారెస్ట్ లో 1 అగ్రికల్చర్ లో 2, డి-ఫార్మసీలో 1, నర్సింగ్ లో 1 చొప్పున పరీక్షల ఫలితాల్లో ప్రైవేట్ కి దీటుగా విజయ దుందుభిని ఎగురవేశారు. ఆయా కోర్సులకు అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సఫియా బేగం అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో బాగా చదువుకుని డాక్టర్లగా, ఇంజనీర్లుగా ఉన్నతమైనటువంటి ఉద్యోగాలలో చేరి సమాజానికి సేవ చేయాలని తెలిపారు. మా కళాశాలలో గతంలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం దేశంలోని వివిధ ఉన్నతమైనటువంటి క్యాంపస్ లలో ఆయా రంగాలలో సీట్లు సాధించి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వీరి విజయానికి వెనుక ఎంతో నైపుణ్యం ఉన్న లెక్చరర్లు అహర్నిశలు శ్రమించి విద్యార్థులకు మంచి ఫలితాలను సాధించడంలో దోహదం చేశారని తెలిపారు. ఇదే కాకుండా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు చివరి ఫలితాల్లో నూరికినూరు శాతం ఉత్తీర్ణత మా విద్యార్థులు తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వం తరపున మా గురుకుల కళాశాలలో ఉచితంగా పేద విద్యార్థులకు విద్య, హాస్టల్ వసతి కల్పిస్తూ, ఐఐటి, నీట్, సిఏ , క్లాట్ లాంటి ఉన్నతమైన కోర్సులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇదే కాకుండా రాబోయే విద్యా సంవత్సరంలో 2025-2026 కు సంబంధించిన ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి గ్రూపులకు సంబంధించిన విద్యతో పాటు (ఐఐటి, నీట్, సిఏ, క్లాట్) వంటి కోర్సులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సఫియా బేగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మా కళాశాలలో ఎంతో నైపుణ్యం కలిగిన లెక్చరర్స్ తో పాటు, మంచి వాతావరణములో విద్యా బోధన, విశాలమైన క్లాస్ రూమ్ గదులు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, క్రీడ మైదానం, మంచి భోజనం వసతులు, హాస్టల్ వసతులు ఉన్నాయని అన్నారు. విద్యార్థుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా మొత్తం ఖర్చులు ప్రభుత్వమే భరిస్తూ ఉచితంగా ఇట్టి సౌకర్యాలు కల్పిస్తుందని ఆమె తెలిపారు. అడ్మిషన్ కావలసిన విద్యార్థులు పూర్తి వివరాలకు 9849033251 నెంబర్కు సంప్రదించాలని తెలిపారు.

# కరీంనగర్ లో ఘనంగా దీపావళి వేడుకలు.

కరీంనగర్ టౌన్ నవంబర్ 01 (వుదయం) కరీంనగర్ లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరం లోని 33 వ డివిజన్ భగత్ నగర్లో మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద దీపావళి పర్వదిన వేడుకలు జరిగాయి. నగరపాలక సంస్థ కు చెందిన కార్పోరేటర్లు దిండిగాల మహేష్, నాంపల్లి శ్రీనివాస్, జంగిలి సాగర్, నక్క పద్మ కృష్ణ, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, డివిజన్ వాసులు అశోక్ రెడ్డిలు మేయర్ యాదగిరి సునీల్ రావుకు స్వీట్లు తినిపిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# సినీ ఫక్కీ తరహాలో గంజాయి తరలింపు

**290 కేజీలు, రూ. 72 లక్షల 50 వేల విలువగల గంజాయి పట్టివేత**



ఆసిఫాబాద్ నవంబర్ 1 : సినీఫక్కీ తరహాలో లారి ఆయిల్ ట్యాంకర్ లో అక్రమంగా తరలిస్తున్న 72 లక్షల విలువ గల గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాన్ తెలిపిన వివరాల ప్రకారం%ౌ% మహారాష్ట్ర లోని అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా పోలీసులు వాహనాలను తనిఖీ చేయడంతో ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి నుంచి మధ్యప్రదేశ్ కి ఆయిల్ ట్యాంకర్ లో తరలిస్తున్న 290 కిలోల గంజాయిని పట్టుకున్నామని వివరించారు. ఎంపి 06 హెచ్ సి 1339 అనే నంబరు గల లారీ ఆసిఫాబాద్ వైపు నుండి మహారాష్ట్ర వైపుకు వెళ్తుండగా వాహనాన్ని పోలీసులు ఆపారు. లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా కన్పిచడంతో వాహనాన్ని తనిఖీ చేయడంతో భారీ మొత్తంలో గంజాయి లభ్యమైంది.నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% మహారాష్ట్రకు చెందిన అరబింద్ అనే వ్యక్తి తనను గంజాయి సరఫరా కోసం రాజమండ్రికి పంపాడని, గంజాయిని అక్కడ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో వాంకిడిలో పట్టుబడినట్లు తెలిపాడు. నిందితుడి నుంచి 145 గంజాయి ప్యాకెట్స్, ఒక్కొక్కటి సుమారు రెండు కేజీల చొప్పున, మొత్తం 290 కిలోల బరువు, 72 లక్షల 50 వేల రూపాయల విలువ ఉంటుందని తెలియజేశారు. ఒక లారీ, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న లారీ డ్రైవర్ ను అరెస్టు చేశామని, ఈ గంజాయి సరఫరాలో ముఖ్య నిందితుడు అయిన అరబింద్ ను పట్టుకోనుటకు ప్రత్యేక బృందాన్ని మధ్యప్రదేశ్ కు పంపినట్లు ఎస్పి తెలిపారు. గంజాయి పట్టివేతలో ఆసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్, వాంకిడి సిఐ సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ , ఆసిఫాబాద్ సిఐ రవీందర్, వాంకిడి ఎస్ఐ ప్రశాంత్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీలు మాకొద్దు... మా ప్రాణాలే మాకు ముద్దు....

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ప్రాంతంలో పచ్చని ప్రకృతి ఒడిలో అంబుజా అనే సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల రామన్నపేట ప్రజలకు ఒక విష సర్పంగా మారింది. రామన్నపేట సిరిపురం కొమ్మాయిగూడెం ప్రాంతంలో నెలకొల్పబడుతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఆ సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే హానికరమైన వ్యర్థాలతో శబ్ద కాలుష్యం వాయు కాలుష్యంతో పాటు భూ కాలుష్యం కూడా గురికావడానికి ఆస్కారం ఉంది. ఈ కాలుష్యం వలన రామన్నపేట పరిశ్రప్రాంతాల్లో ఉండే పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోవడానికి ఆస్కారం ఉంది. ఈ ఫ్యాక్టరీ వల్ల వెదజల్లే కాలుష్యంతో ప్రజల ప్రాణానికి తీవ్రమైన ముప్పుకు గురి కావడం జరుగుతుంది. ప్రధానంగా పట్టణానికి దూరంగా ఉన్న ప్రాంతం రామన్నపేట ప్రాంతం ఈ రామనపేట ప్రాంతంలో స్థానికంగా ఉండే నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వచ్చే కాలుష్యం వల్ల విద్యకు కూడా దూరం కావడానికి ఆస్కారం ఉంది. అదేవిధంగా ఈ ప్రాంతంలో నెలకొల్పబడుతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వ్యవసాయం మీద ప్రధానంగా ప్రజల జీవనం సాగిస్తారు. ఈ ఫ్యాక్టరీ ఈ పరిసర ప్రాంతాల్లో వచ్చినట్లయితే వ్యవసాయదారులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. ఈ సిమెంట్ ఫ్యాక్టరీ కి చుట్టూ ఉన్న పది కిలోమీటర్ల మేర పంటలన్నీ కూడా దిగుబడి తక్కువ వచ్చిన పంట కూడా నాణ్యత రాకుండా మొత్తం కూడా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఈ పరిసర ప్రాంతం మూసి కంపుతో ఇబ్బంది పడుతున్న రైతులు ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువను పూర్తికాక సంవత్సరాలుగా రైతులు ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి మనమందరం చూసి ఉంటాము. ఒకవేళ ఈ సిమెంట్ ఫ్యాక్టరీ ఈ పరిసర ప్రాంతాల్లో నెలకొల్పుబడితే స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడానికి ఆస్కారం ఉంది. అదేవిధంగా ఈ ప్రాంతంలో చేనేత వృత్తి మీద వేలాది మంది జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ తయారవుతున్న పట్టుచీరలు కాటన్ చీరలు బెడ్ షీట్ డ్రెస్ మెటీరియల్ ఇలా వివిధ రకాల చేనేత వస్త్రాలు తయారు చేసే ఈ ప్రాంతంలో చాలామంది ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఒకవేళ ఈ సిమెంట్ ఫ్యాక్టరీ పడితే చేనేతకు సంబంధించినటువంటి రంగు రసాయనాలు నూలుకు పట్టకుండా పట్టిన ఒక కలరు అద్దకం చేసే ఇంకొక కలరు వచ్చి వస్త్రాలను మొత్తం నాశనం అయ్యే పరిస్థితి నెలకొంటుంది. అలాగే చీరలు వేసే క్రమంలో ఆ ఫ్యాక్టరీ నుండి వెలువడే దుమ్ము దూళి ఆ పోగులు అల్లుకొని వస్తాను నాణ్యత మొత్తం లోపించి చేనేత పరిశ్రమ మొత్తం నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. అదేవిధంగా ఈ ప్రాంతంలో గీత కార్మికులు కూడా చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది. ఈ ప్రాంతంలో గీత కార్మికులు వారి జీవన వృత్తిమీద చాలామంది కీత కార్మికులు ఆధారపడి జీవనమడగడ సాగిస్తున్నారు. ఒకవేళ ఈ సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పబడితే గీత కార్మికులు వారి ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుంది. ఈ సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పబడే పరిసరాలుప్రాంతంలో చాలామంది గొర్ల కాపర్లు గుట్టలలో పుట్టలను ఆధారంగా చేసుకొని వారి యొక్క జీవనాన్ని కొనసాగడం జరుగుతుంది. కావున రామన్నపేట మరియు పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలందరూ వేల సంఖ్యల ఉపాధి కోల్పోయే అవకాశం తో పాటు ఆరోగ్యం క్షీణించడం లాంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. కావున ఇట్టి విషయాన్ని ఆశ మాసికంగా చులకనగా చూడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ విషయంపై శ్రద్ధ పెట్టి ఇట్టి ప్రజల ప్రాణాలు కాపాడగలరు.

# దీపావళి వేడుకలలో మేయర్ కుటుంబం.




కరీంనగర్ టౌన్ నవంబర్ 01(వుదయం) కరీంనగర్ లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. నగర ప్రథమ పౌరులు యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు దీపావళి పర్వదిన వేడుకలు కుటుంబ సమేతంగా వైభవంగా నిర్వహించారు. నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ తన నివాసంతో మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులతో వారి కుమారుడు ప్రద్యుమ్ రావు దీపావళి టపాసులు, క్రాకర్స్ కాల్చుతూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు మాట్లాడుతూ ఈ దీపావళి పర్వదినం నగర వాసుల అందరి జీవితాల్లో చీకట్లను తొలగించి వెలుగులు తేవాలన్నారు. ప్రజలందరికి లక్ష్మీదేవి కటాక్షం సిద్దించి అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. నగర ప్రజలకు మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# పరమ విష్ణు భక్తుడు బలి

కార్తీక శుద్ధ పాద్యమికి బలి పాద్యమి అని పేరు. బలి చక్రవర్తికి ప్రీతికరమైన రోజు. బలి చక్రవర్తి కథను గూర్చి మహాభారతం, రామాయణం వంటి గ్రంథాలలోనే కాక బ్రహ్మపురాణం, కూర్మ పురాణం, మత్స్య పురాణం వంటి వానిలో కూడా ప్రస్తావన ఉంది. క్రీ.పూ 2వ శతాబ్దంలో పాణిని రాసిన అష్టాధ్యాయి 3.1.26 లో పతంజలి మహాభాష్యంలో బలి గురించి వివరణ ఉంది. ప్రహ్లాదుని కొడుకు అయిన విరోచనుని కొడుకే బలి. మహా శూరుడు. ముల్లోకాలను గెలిచి దేవేంద్రుడు, తదితరులను అధీనంచేసుకుని వారి ఐశ్వర్యాలను కైవసం చేసుకున్నాడు. దాతృత్వంలో ప్రసిద్ధి చెందిన బలి వామన రూపంలో యాచన చేసిన విష్ణువుకు యాచన కోరుకోమని అంటాడు. అప్పుడు మూడడుగుల స్థలం ఇవ్వమని కోరుకుంటాడు. బలి వాగ్దానం చేసినంతనే విష్ణుమూర్తి త్రివిక్రమ రూపం ఎత్తి రెండు అడుగులతో ఆకాశం, భూగోళాన్ని వశం చేసుకుంటాడు. ఇక మూడో అడుగు ఎక్కడ పెట్టాలని అడిగినప్పుడు బలి తన శిరస్సును చూపుతాడు. దాంతో త్రివిక్రముడతనిని పాతాళానికి తొక్కేస్తాడు. బలి భార్య వింధ్యావళి పతిభిక్షను కోరగా విష్ణువు అనుగ్రహించి వారి కుటుంబానికి పాతాళలోకాన్ని వాసం చేసి, తాను అతడి వాకిట గదాధరుడుగా కావలికాచే వాడయ్యెను. బలి చక్రవర్తి చిరంజీవి. వామనుడైన విష్ణువుకు మాట తప్పని మానధనుడైన బలిచక్రవర్తి తన సర్వస్వాన్ని దానం చేసిన సందర్భంగా సంతోషించిన విష్ణువు వరం కోరుకోమన్నాడు. బలి చక్రవర్తి "దేవా!నా సర్వస్వాన్ని నీకు సమర్పించిన నాకోసం కోరడానికి ఏమి లేదు. లోకం కోసం ఒక వరం అర్థిస్తున్నాను. ఇష్టమైతే అనుగ్రహించు. నేను దానమిచ్చిన భూమిని వామనుడివై అంతటా ఆక్రమించావు. కనుక నీ మూడు అడుగులకు సంకేతంగా...ఆశ్వయుజ బహుళ చతుర్దశి, అమావాస్య, కార్తీక శుక్ల పాద్యమి 3 రోజులు భూలోకంలో బలిచక్రవర్తి రాజ్యంగా ఉండాలి. నా రాజ్యంలో దీపదానం, దీప పూజ చేసే ఇంట్లో నీ భార్య లక్ష్మీ దేవి శాశ్వతంగా ఉండాలి. నా రాజ్యంలో ఎవరి ఇంట అంధకారం ఉంటుందో వాళ్ళ ఇంట ఎప్పటికి చీకటే ఉండాలి" అన్నాడు.విష్ణువు తథాస్తు అన్నాడు.బలిచక్రావర్తి కార్తీక శుద్ధ పాద్యమి తాను పాలించిన భూలోకాన్ని చూడడానికి సాయంకాలం వస్తాడు. ఆయన వెంట గదాధరుడైన భగవంతుడు మహావిష్ణువు వస్తాడు. ఇలా భక్తుడూ, భక్తరక్షకుడైన భవంతుడు...ఇద్దరు వస్తారు కనుక వీధులు శుభ్రంగా ఉండి, ప్రతి ఇంటి ముంగిట దీపాలూ, మామిడి తోరణాలు, రంగు



రంగుల ముగ్గులూ ఉండటం చూసి, తన రాజ్యంలో ప్రజలందరూ ఆనందం, ఉత్సాహం, భోగ భాగ్యాలతో హాయిగా ఉన్నరాని బలి సంతోష పడతాడు. భగవంతుడు ఆనందిస్తాడు.అందుకే దీపావళి మరుసటి రోజు 'బలి పాద్యమి 'అయ్యింది.ఆ రోజు తెల్లవారు జామునే బలిచక్రవర్తిని పూజించాలి. బియ్యపు పిండితో బలిచక్రవర్తి బొమ్మ గీచి పూజ చేయవచ్చు. పూజ సమయంలో "బలిరాజ నమస్తుభ్యం విరోచనసుత ప్రభో, భవిష్యేంద్ర సురారాతే పూజేయం ప్రతిగృహ్యతాం" అని ప్రార్థించాలని, గోవర్ధన పూజ చేయాలని, ఆవులను అలంకరించి స్వేచ్ఛగా తిరగనివ్వాలని, శక్తి కొలది దానం చెయాలని చెప్తారు.

# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## -ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజకుమార్




సంగెం నవంబర్ 1 వుదయం ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో, రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏన్యుమరెటర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఎన్యు మరేటర్ లకు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృతి చేసుకోవాలని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని అన్నారు. 150 కుటుంబాలను ఒక్కో ఏన్యు మరేటర్ బ్లాక్ గా విభజించామని -10 బ్లాక్లకు ఒక సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. 3వ తేదీ ఏన్యుమరేటర్లు ఇళ్ల జాబితాను రూపొందించుకోవాలని సూచించారు.

6 నుంచి 18వ తేదీల్లోగా సర్వేన పూర్తి చేయాలన్నారు. ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలని, ఏ ఒక్క విషయంలో పొరపాటు జరగకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కొమురయ్య, ఎంపీ ఎస్ఓ లు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలలో ఆధారాలు లేని వాటిని ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి

## అయిజ ఎస్ ఐ విజయభాస్కర్

అలంపూర్ నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) అసత్యాలను, ఆధారాలు లేని వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అయిజ ఎస్ఐ విజయభాస్కర్ పేర్కొన్నారు. మండలంలో ఎవరు పడితే వారు, ఏది పడితే అది, ఇష్టారాజ్యంగా సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆధారాలు లేకుండా పెట్టే పోస్టులకు అప్లోడ్ చేసే వారిని బాధ్యులుగా చేస్తూ వారిపై చర్యలు తీసుకుంటాం. ముందుగా తమ దృష్టికి తీసుకురావాలని, మా వివరణ తీసుకున్న తర్వాత మాత్రమే సామాజిక మాధ్యమాలలో అప్లోడ్ చేయాలన్నారు. అలా కాకుండా నేరుగా సామాజిక మాధ్యమాల్లో పెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎస్సై విజయ భాస్కర్ సూచించారు.




# అనారోగ్యంతో హిజ్రా మృతి.

**శ్రద్ధాంజలి ఘటించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్.**

ఖానాపురం నవంబర్ 1 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి శ్రీనివాస్(శ్రీవల్లి) హిజ్రా35 అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లగౌడ్ సందర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి మృతుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోటి హిజ్రాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇథనాల్ ఫ్యాక్టరీని వెంటనే ఎత్తివేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రా రెడ్డి**
**-అలంపూర్ నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)**



పేస్.రామచంద్రా రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్పరిణామాలు భవిష్యత్ తరాలను నాశనం చేస్తాయని తెలిపారు. అయినప్పటికీ అధికారులకు లంచాలు ఇచ్చి, తప్పుదోవ పట్టించి వ్యవసాయ యోగ్యమైన భూముల్లో ఫ్యాక్టరీ తెచ్చుకున్నారు. ఇక్కడున్నవి చక్కటి నల్ల రేగడి భూములు. చిన్నధన్వాడకు, పెద్ద ధన్వాడకు కిలోమీటర్, రెండు కిలోమీటర్ల రేడియస్‌లోనే ఉన్నాయి. జనావాసాల మధ్య ఫ్యాక్టరీ వేయడం పర్యావరణానికి వ్యతిరేకం, మనుషుల సంచారం, జంతుజీవజాలం లేనిచోట ఈ ఫ్యాక్టరీలను వేసుకోవాలని అన్నారు. 20 కిలోమీటర్ల రేడియస్‌లో ఎలాంటి ఊర్లు ఉండకూడదు. ప్రస్తుతం ఇక్కడి ఊర్లన్నీ తుంగభద్ర నీటిపై ఆధారపడ్డాయి. కింద తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నీళ్లు కూడా లేకుండా పోతాయి. ఫ్యాక్టరీ ఏర్పాటైతే మనుషులకు కాన్సర్, ఊపిరితిత్తులు పాడావుతాయని, చర్మరోగాలు, సంతానలేమి, జన్యూపరమైన రోగాలు వస్తాయని అన్నారు, అదేవిధంగా ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిపితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదు. ప్రధానంగా అలంపూర్ పరివాహక ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యల్లో గ్రామాలకు తుంగభద్ర నుంచి తాగునీరు అందుతోందని తెలిపారు. సుంకేశుల వద్ద కెసి కెనాల్‌లోనూ ఈ వ్యర్థాలు కలిపే అవకాశముంది. ఈ కెసి కెనాల్ వాటర్‌ను డ్రిరకింగ్ వాటర్‌గా చాలాచోట్ల వినియోగిస్తున్నారు. జలశయాలు కూడా నింపుకుంటున్నారు. తెలంగాణతో పాటు కర్నూల్, కడప ఈ రెండు జిల్లాలకు కూడా ఫ్యాక్టరీ వల్ల ప్రమాదం ఉంటుందని తెలిపారు. తుంగభద్ర కృష్ణ నదికి ఉపనది. సంగమేశ్వర వద్ద తుంగభద్ర నీళు కూడా కృష్ణా నదిలో కలిసిపోతాయి. దీంతో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి కలుషితం ఏర్పడుతుందని అన్నారు. అయితే రాబోయే రోజుల్లో సమాజం మొత్తం సోలార్ వైపు వెళ్లే అవకాశాలున్నాయి. దీంతో పెట్రోల్, డీజీల్ వినియోగాలు కూడా తగ్గిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల దేశానికిగానీ, ప్రజలకుగానీ ఎలాంటి ఉపయోగం ఉండదు. ఫ్యాక్టరీ ప్రారంభ దశలో ఉంది కాబట్టి పూర్తిగా నిలిపివేయాలి. ఇక్కడి నుంచి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని, ఈ విషయంలో ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కూడా హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, రాజోలి మండలం బీజేపీ అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గవ్వల శ్రీనివాసులు, డబ్బ్యు .నర్సింహా, సిద్దార్థ, హేమంత్, తేజ, నవీన్ శెట్టి, గీతరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాలుగోన్నారు.

# ఉదారతను చాటుకున ఎస్సై శ్రీనివాసులు

-గద్వాల నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే, గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండల కేంద్రంలోని సుజాత ఉరుకుంద వీరి కుటుంబం గుడిసెలో నిద్రిస్తుండగా గురువారం మధ్య రాత్రి షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగడంతో గమనించిన ఉరుకుంద సుజాత వారి పిల్లలు కట్టుబట్టలతో బయటికి రావడం జరిగింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు పూర్తి గా గుడిసె కాలిపోయి దగ్ధం అవడం, గుడిసెలో ఉన్న నిత్య అవసర సరుకులు, బట్టలు, గుడిసెలో నిలువ ఉంచిన పత్తి ఈ కుటుంబానికి సంబంధించిన ఆధార్ కార్డులు ప్రతి ఒక్కటి పూర్తిగా మంటలో ఖాళీ దగ్ధం అయ్యాయి అని తెలిపారు. ఇట్టి విషయం తెలుసుకున్న కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఉదారతను చాటుకుని బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, దుప్పట్లు ఉరుకుంద సుజాత కుటుంబానికి అందజేశారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయంగా నిలబడిన కేటి దొడ్డి మండలం ఎస్సై బీజ్జ శ్రీనివాసులకు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై తో పాటు వారి సిబ్బంది ఉన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా రాములుయాదవ్ ఏకగ్రీవం.

**-జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**
**-ఖానాపురం నవంబర్ 1 వుదయం ప్రతినిధి.**



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మారబోయిన రాములుయాదవ్ ను ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న బీసీ కులస్తులను చైతన్య పరచడం కోసం బీసీల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు రాములుయాదవ్ ను నియమించి నియామక పత్రమును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన రాములుయాదవ్ మాట్లాడుతూ బీసీ కులస్తుల కోసం బీసీ సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తిగా నన్ను గుర్తించడం సంతోషంగా ఉందని తెలుపుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కోడి అశోక్ యాదవ్, దు గంద్రాతి శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శివరాత్రి ఎల్లస్వామి, ఓర్సు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ కోసమని వెళ్లి వ్యక్తి అదృశ్యం...

**-భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు...**
**-ఎట్టకేలకు భార్యా చెంతకు చేరిన భర్త...**

కోరుట్ల నవంబర్ 01(వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రవీంద్రా రోడ్డుకు చెందిన రుత్తె సురేందర్ (40) గత నెల 29వ తేదీన కాలేజ్ గ్రౌండ్ కు వాకింగ్ కోసమే వెళ్లి అదృష్టమైనట్లు అతని భార్య లావణ్య కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా వేములవాడలో ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అతనిని తీసుకు రావడంలో స్థానిక వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ స్థానిక వార్డు ప్రజలు రుత్తె శ్యాం కొంద్ర రాకేష్ ఏళ్ళ ప్రణయ్ ల సహకారం తో తీసుకువచ్చి స్థానిక వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ స్థానిక వార్డు ప్రజలు రుత్తె శ్యాం కొంద్ర రాకేష్ ఏళ్ళ ప్రణయ్ ల సమక్షంలో రుత్తె సురేందర్ భార్య లావణ్య కు అప్పగించారు రుత్తె సురేందర్ ను అతని భార్య లావణ్యకు అప్పగించడంలో స్థానిక వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ స్థానిక వార్డు ప్రజలు



రుత్తె శ్యాం కొంద్ర రాకేష్ ఏళ్ళ ప్రణయ్ ల కృషి అభినందనీయమని పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తో పాటు స్థానిక కౌన్సిలర్ జిందాం లక్ష్మీనారాయణ రుత్తె సురేందర్ లావణ్య దంపతులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...

-జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్




జగిత్యాల నవంబర్ 01(వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కి వినతి పత్రం అందజేసిన

-బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య
-అలంపూర్ నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇటిక్యాల లో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, డాక్టర్. ప్రేమ్ కుమార్, జర్నలిస్ట్ గోపాల్ శుక్రవారం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో దాదాపు 550 మంది విద్యార్థులకు గాను 50 బాత్రూమ్స్ ఉన్నాయి, అయితే ఒక్క బాత్రూంకీ కూడా డోర్స్ లేవు.ఇదే విషయంపై విద్యార్థులను అడగగా ఎదురు ఎదురుగా ఉన్న బాత్రూములకు ఒక్క డోర్స్ కూడా లేవుకదా బాత్రూంకి ఎలా వెళ్తారు అని అడగగా విద్యార్థులు చెప్పిన మాటలు వింటే గుండె తరుక్కుపోతుందని అన్నారు, విద్యార్థులకు బాత్రూం లో కూర్చున్నాప్పుడు బకెట్లో అడ్డం పెట్టుకొని కూర్చుంటున్నాం అని విద్యార్థులు వాపోయారు. స్నానం ఎలా చేస్తారు అని అడుగుతే ఒకరు స్నానం చేసేటప్పుడు ఒకరు బయట ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రి లేనట్టే, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇటిక్యాల స్కూల్లో టీచర్లు కరువయ్యారు అని అన్నారు. అందరు టీచర్లు కలిపి 36 మంది ఉండగా ఇద్దరే టీచర్లే రెగ్యులర్ గా ఉన్నారు. ప్రిన్సిపాల్ కూడా ఇన్చార్జిగా ఉన్నారని తెలిపారు. అందరు గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్లే ఉన్నారు, పదవ తరగతి విద్యార్థులకు సరైన టైంలో సిలబస్ పూర్తికావడం లేదని విద్యార్థులు తెలపడం జరిగింది.పదో తరగతి విద్యార్థులకు టీచర్ల కొరత ఉందని విద్యార్థులు తెలిపారు. ఇది ఇలాగ ఉండగా విద్యార్థులకి రావాల్సిన కాస్మోటిక్ చార్జీలను వాడుకుంటూ, విద్యార్థుల నుండి అదనంగా 100 నుండి 200 రూపాయల వరకు వసూలు చేస్తున్న ప్రిన్సిపల్, ఆ పైసల్ తో స్కూళ్లకు పెయింట్ వేయిస్తున్నారని అని విద్యార్థులు తెలిపారు.
మెనూ విషయానికొస్తే విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నం వడ్డించడంతో విద్యార్థులకు జీర్ణకోశ సమస్యలతో బాధపడుతున్నారు. చుట్టుపక్కల పరిసరాలు నీటిగా లేకపోవడం వల్ల మలేరియా, డెంగు, డయేరియా, టైపాడు జలుబు, దగ్గు,లాంటి వ్యాధులకు గురవుతూ ఆస్పత్రి పాలవుతున్నారు. విద్యార్థులకు సరైన వైద్యం అందించడానికి అక్కడ ఫార్మసిస్ట్ వంటి వారు కూడా సమయానికి లేకపోవడం జరుగుదని అన్నారు. కలెక్టర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించని పక్షాన విద్యార్థుల తల్లిదండ్రులతో ఉద్యమిస్తామని తెలిపారు.

# దీపావళి పండుగ వేడుకలు..




కోరుట్ల నవంబర్ 01(వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో దీపావళి పండుగ వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు నరకాసురునిపై కృష్ణుని విజన్ తర్వాత చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకుంటారు దీపావళికి ముందు రోజు నరకాసురుడిని కృష్ణుడు వధించిన రోజును నరక చతుర్దశిగా గుర్తు చేసుకుంటారు చాలామంది హిందువులు ఈ పండుగను సంపద శ్రేయస్సు యొక్క దేవతా విష్ణు భార్య అయినా లక్ష్మీదేవితో అనుబంధిస్తారు

# ఎస్సీ వర్గీకరణ పై జరిగే ధర్మ యుద్ధం ను విజయవంతం చేయండి



లక్షెట్టిపేట నవంబర్ 1: (వుదయం ప్రతినిధి)మండలంలోని రంగపేట గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు చేసిన వర్గీకరణను అమలు చేసిన తర్వాతనే రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి నిరసనగా శనివారం జరిగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ధర్మ యుద్ధం జన్నారంలో సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు తోటపల్లి మహేందర్, తోటపల్లి సతీష్, కలమడుగు సిసింద్రీ, చొప్పదండి సత్తయ్య, కలమడుగు శ్రీకాంత్, బిరుదుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**-(వుదయం ప్రతినిధి)పాపన్నపేట, నవంబర్ 1,**



ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పుట్టినరోజు వేడుకలు ఏడుపాయల శ్రీ వన దుర్గ మాత దేవస్థానం నందు కాంగ్రెస్ పార్టీ పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రావు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శంకరంపేటలోని ఎమ్మెల్యే స్వగ్రామం కొర్విపల్లిలో ఎమ్మెల్యే చేపట్టిన యాగం లో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి ఏడుపాయ దుర్గమ్మ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు శ్రీకాంతప్ప, మల్లప్ప, రమేష్ గౌడ్,సతీష్, ప్రేమ్ రాథోడ్, వెంకటేశ్వర రెడ్డి, ఎస్ఎస్ఆర్, జనార్ధన్ రెడ్డి ,ముశెట్టి కిష్టయ్య, గౌస్, గణేష్, నరేందర్ గౌడ్, బాబర్, నర్సింలు, రాజు, సిరాజ్, మధు, నాగరాజు, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్... డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు.....



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 1 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన పంబ నరేష్ అతని డాక్టర్ డ్రైవర్ పీర్లపల్లి బాలరాజు లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ శుక్రవారం తెలిపారు. మల్ల గూడెం బేగంపేట గ్రామాల మధ్యలో బేగంపేట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు పోలీసు బృందంతో కలిసి ట్రాక్టర్ను పట్టుకున్నట్లు చెప్పారు.